# గణేశ గీత

## Points to ponder

**పూజ్య గురుదేవులు శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు** ప్లవనామ సంవత్సర వినాయక చవితి నవరాత్రుల సందర్భముగా రాజమహేంద్రవరం లో ప్రవచించిన **గణేశ గీత** ప్రవచనం లోని కొన్ని ముత్యాలు :

## Day 1:

*గీత అనేది ఒక వాఙ్మయ ప్రక్రియ. ఉపనిషద్ ప్రక్రియ ఎందులో చెప్పబడుతుందో దాన్ని గీత అనాలి.

*బ్రహ్మము, లేక బ్రహ్మమును అనుభవించినవారే గీత ను చెప్పగలరు.

*ధర్మ రూపమైన కర్మ, వివేక వైరాగ్యాలని కలిగిస్తుంది.

*మాతాపితృ, సఖ, ఆచార్య , పాలక ( శాశక, పోషక) భావం తో భగవంతుణ్ణి ప్రార్థించాలి. అన్నిటికీ మించినది ఆచార్య భావం.

*నీవు కొలిచే దైవం, విశ్వమంతా విశ్వరూపంగా ఉన్నాడు అని తెలుసుకోటానికి విశ్వరూప సందర్శన యోగం.

*యోగ విజ్ఞానం పొందటానికి కావాల్సిన అర్హతలు - శాస్త్ర గ్రహణ సమర్థత, నిశ్చయాత్మక చిత్త వృత్తి.

*జగత్తులో దేనికీ లొంగకుండా ఉండటమే వశీకరణ.

*నిజమైన జ్ఞాని ఇంకొకడికి చెప్పడు.

**Day 2:**

*అభేద దృష్టి , సమ దృష్టి , కర్మలో నైపుణ్యము - ముఖ్యమైన విషయములు.

*వైధేషు - వేదవిహిత కర్మాచరణ.

*జీవితంలో నిజమైన ambition - స్థితప్రజ్ఞుడిగా ఉండగలగటం.

* స్వాధీన హృదయం - ఎవరికి తన మనస్సు తన స్వాధీనం లో ఉంటుందో వారు ప్రశాంతంగా, సంతోషం గా ఉంటారు.

🙏🙏🙏🙏

**Day 3:**

*శృతి ఎప్పుడూ కూడా గొప్పది కానిది చెప్పదు.

*సనాతన ధర్మం లో తరించటానికి ఎన్నో మార్గములు.

*ఇంద్రియములచే పనులు చెయ్యకపోతే , మనస్సు ఆయా పనులు చేస్తుంటుంది.

*మనస్సుతో సహా ఇంద్రియాలని నియంత్రించి కర్మ చెయ్యాలి .

*కర్మ యోగం వేరు కర్మ ఆచరణ వేరు.

* ఫలాపేక్ష లేక  విహిత కర్మ ని ఈశ్వరార్పణ బుద్ధి తో చెయ్యటం కర్మ యోగం.

*ఏ కర్మా చెయ్యకుండా ఉండేకంటే , సకామంగా అయినా  కర్మ చెయ్యటం మంచిది.

*ధర్మబద్ధమైన కోరిక ఎప్పటికైనా నిష్కామ కర్మ గా మారుతుంది.

*భగవంతుడు కోరిక తీరుస్తూ క్రమంగా వైరాగ్యం కలిగిస్తాడు.

*కర్మఫలాన్ని ఇవ్వటానికి ఈశ్వరుడు ఉండాలి.

*ఆశారహితుడై, అసంగుడై మదర్పణ బుద్ధి తో కర్మ చేసినవాడు బంధనకారుడు కాడు.

*వాసనల్తో చేసిన కర్మ జీవుని బంధిస్తుంది.

*కర్మకి యజ్ఞముతో అనుబంధము.

*విశ్వం అంతా నడిచే గొప్ప సూత్రము యజ్ఞము.

*స్వార్థజీవనం కూడదు, యజ్ఞజీవితం కావాలి.

*హిందువులు యజ్ఞజీవనులు.

*ముక్తిపొందటానికి నిస్వార్థ కర్మాచరణ అవసరము.

🙏🏽🙏🏽🙏🏽🙏

## Day 4:

*పరమాత్మ అనుగ్రహం లో పరాకాష్ఠ దశ ఆచార్య రూపమైన అనుగ్రహమే

*అర్పణ బుద్ధికి మించిన యోగం లేదు.

*ప్రణవము వదనముగా, తురీయ నాదం ఘీంకారముగా కలిగినవాడు గజాననుడు

*అంతఃకరణ పాపమువైపు ప్రేరేపించబడటానికి కామ , క్రోధములే కారణములు. వాటి వలననే అన్ని పాపాలు చేస్తారు.

*రజోగుణ తమోగుణాన్ని నియంత్రిస్తూ సత్వగుణాన్ని పెంపొందించటమే ఆధ్యాత్మిక సాధన.

*ఏ విషయమైనా అర్థమయ్యేలా చేసేది , ఆనందం కలిగేలా చేసేది సత్వగుణం మాత్రమే.

*సనాతనధర్మంలో చెప్పిన ఆహార యోగ విధానాలు సత్వ గుణాన్ని పెంచుతాయి.

*బుద్ధిని అన్నిటికీ మూలమైన ఈశ్వర చైతన్యంనవైపు తిప్పిపెట్టాలి.

*ఈశ్వరుణ్ణి ఆశ్రయించినవాడి బుద్ధి ఈశ్వరుడికి అభిముఖంగానే వెళ్తుంది. తరవాత ఐక్యం అవుతుంది.

*కామమే అతిపెద్ద శత్రువు.

*భగవత్ లీలలు వినటం వలన మనలో ఎప్పుడూ భగవంతుడు అవతరిస్తాడు.

*కోరిక, భయము, రోషము లేకుండా భగవంతునివైపు తిరిగి, ఆయనను ఆశ్రయించినవారు ఆ పరబ్రహ్మాన్ని పొందుతారు.

*గ్రహాలను తప్పక ఆరాధించాలి. ఆయా దేవతల ద్వారా ఆయా ఫలాలని ఇచ్చేది పరమాత్మయే .

*యజ్ఞమునకు త్యాగము అని పేరు.

*ఆదాన ప్రధాన వ్యవస్థ పేరు యజ్ఞము. యజ్ఞేశ్వరుడూ ఆయనే, యజ్ఞమూ ఆయనే.

*సనాతన ధర్మంలో ప్రాణాయామము అత్యంత ప్రధానము. ఇది జ్ఞానమునకు సహాయకారి.

*సత్సాంగత్యం అతి ముఖ్యము. ఎంతటి పాప పురుషుడైనా సత్సాంగత్యం వలన తరించిపోతారు.

*సత్య విచారణ వలన పాపాలు దహించిపోతాయి.

🙏🏼🙏🏼🙏🏼🙏🏼

## Day 5:

*దేనియందూ ప్రీతి, ద్వేషం కూడదు. అలా లేని వారే శాంతిగా ఉండగలరు.

*కోరిక లేని  కర్మాచరణ కావాలి.

*కర్మ త్యాగి, ఇంద్రియములు చేసే పని తన పని అనుకోడు.

*ఫలాపేక్షతో కర్మలు చేసే వారు తిరిగి జన్మ పరంపరలో పడతారు.

*బంధానికి మోక్షానికి మనస్సే కారణం కనుక కర్మ యోగి మనస్సుతో సంగం పెట్టుకోడు.

*అన్ని అంతఃకరణ వృత్తులూ భగవంతునిపై నిలపాలి.

*సమదృష్టి కలిగినవాడు అన్నిటియందూ బ్రహ్మమునే చూస్తుంటాడు.

*భగవంతునిపై నిష్టుడైనవాడు తాపత్రయాగ్ని లో దగ్ధం అవుతున్న ప్రపంచాన్ని సాక్షిగా చూస్తుంటాడు. అటువంటివానికి కర్మ అంటదు.

*ఆత్మజ్ఞుడికి ప్రియా ప్రియములు అంటవు.

*స్వాత్మారామునికి శాశ్వత సుఖం ఉంది.

*ఆనందం నీలోనే ఉంది. ఎంత వెతికినా బయట విషయాల్లో లేదు.

*విషయంలో దొరికిన సుఖాలన్నీ దుఃఖానికి హేతువులు.

*క్రోధం కలగటానికి కారణం ఉన్నప్పటికీ ఎవరు క్రోధాన్ని నిగ్రహిస్తారో, లొంగకుండా జయిస్తారో అటువంటివారు ఆ చిర సుఖాన్ని పొందటానికి అర్హులు.

*సమర్ధత కలిగిఉండే సహనం వహించగలగాలి.

*ప్రాణాయామం ద్వారా మనస్సుని వశం చేసుకోవచ్చు.

*ఇంద్రియ సుఖానుభవం కోసం చేసిన కర్మ మనకి శత్రువు అవుతుంది.

*శత్రు మిత్రు భావాలు మనఃకల్పితాలు.

*నీకు నీవే శత్రువువి, నీకు నీవే  మిత్రుడివి.

*యోగానికి పరమార్ధం మనస్సుని పరబ్రహ్మ మీద పెట్టటమే.

*విడువకుండా ఆశ్రయించేవాణ్ణి భగవంతుడు వదలడు.

🙏🏽🙏🏽🙏🏽🙏🏽

## Day 6:

*మనస్సు నిగ్రహిస్తే కానీ మోక్షములేదు

***మనస్సు నిగ్రహించటానికి కావలసినవి:**

1. దుఃఖభావం నుండి విచక్షణతో బయటపడాలి

2. విషయములపై వైరాగ్యం

3. భోగములపట్ల అనాసక్తి

4. గురువు యొక్క అనుగ్రహం

5. సత్పురుషులతో సాంగత్యం.

*యజ్ఞయాగాది క్రతువులకంటే క్షణ కాలం సత్సాంగత్య ఫలం గొప్పది.

*సాధనా మార్గం లో ఉన్న వాళ్లు నిరుత్సాహపడరాదు.

*యోగాన్ని అవలంబించినవాడు, పవిత్ర కర్మ చేసినవాడు పతనము  కాడు.

*అన్నిటిలో భక్తియోగమే శ్రేష్ఠము.

*సర్వ వ్యాపక యదార్ధ తత్త్వం తెలుసుకున్న వాడు ముక్తుడు.

*ప్రకృతి గురించి తెలుసుకోవటం వలన  జ్ఞానం లభిస్తుంది. తరవాత భగవంతుని గురించి తెలుసుకుంటే విజ్ఞానం సమకూరుతుంది.

*పంచ భూతాలూ, మనో బుద్ధి అహంకారాలూ - అపరా ప్రకృతి .

*పరా ప్రకృతి , చేతన ప్రకృతి - జీవుడు.

*ప్రపంచం తో తాదాత్మ్యం చెందుతున్నవాడు జీవుడు. తాదాత్మ్యం వదిలితే ఈశ్వరుడు.

*అపరా, పరా ప్రకృతి వలన ప్రపంచ ఏర్పడుతుంది.

*అపరా , పరా ప్రకృతి యందు వ్యాపించి  వాటికి అంటకుండా అతీతంగా  ఉండేవాడే ఈశ్వరుడు .

*అఖండ స్థితి అనుభవమే సాక్షాత్కారం.

*భూమి యందు గంధముగా ,

అగ్నియందు తేజస్సుగా ,

సూర్య చంద్రులయందు ప్రభా రూపంగా ,

నీటియందు రుచిగా భగవంతుడే ఉన్నాడు.

*పండితులలో ధీ శక్తి , తపస్వులలో తపము , బలవంతునిలో బలము భగవంతుడే.

*పాపాత్ములు పరమాత్మ గురించి తెలుసుకోలేరు.

పరమాత్మ మనలో ప్రకాశించకపోవటానికి కారణం అజ్ఞానము, పాపము.

*అనేక రూపములు గల పరమాత్మని ఎల్లప్పుడూ స్మరించాలి.

*సందేహం లేని భక్తి / శరణాగతి వలన తరించిపోతారు .

*భక్తుడు అంటే భగవంతుణ్ణి అనన్య శరణం తో పట్టుకునేవాడు.

*పరమాత్మ తప్ప వేరొకటి లేదు అనే పట్టు  అనన్య శరణం .

*అద్వైతికి గల భక్తి శుద్ధ  ప్రేమ భక్తి.

*అన్నిటిలో భగవంతుడే ఉన్నాడు అని చూసేవాడికి , అన్నిటి నించీ కాపాడుతాడు పరమాత్మ. అటువంటి వాడి యోగక్షేమం దేవుడే చూస్తాడు.

*లభించిన యోగాన్ని క్షేమం గా ఉంచుతాడు పరమాత్మ.

🙏🏽🙏🏽🙏🏽🙏🏽

## Day 7:

* దృశ్యంగా , అదృశ్యంగా ఉన్నది అంతా బ్రహ్మమే.

*అనేక జన్మలను స్వీకరించటమే సంసృతి ( సంసారం).

*బ్రహ్మము అనగా - జీవుడినీ , ప్రకృతినీ నియమిస్తున్నది పరబ్రహ్మము.

*ఫల పత్ర నివేదాలతో చేసే బాహ్యపూజ ఇచ్చే ఫలాలనే మానసిక పూజ కూడా ఇస్తుంది.

*మానస పూజ శ్రేయస్కరము. భావన చాలా ప్రధానము. బాహ్య పూజ భావిస్తూ చెయ్యాలి.

*మంత్రం శాస్త్ర సహాయంతో చేసే పూజలతో అక్కడ ఒక శక్తి కేంద్రీకృతం అవుతుంది.

*ఏ కోరికా లేకుండా చేసే పూజ గొప్పది

*ధర్మబద్ధమైన కోరికతో దేవుణ్ణి పూజించవచ్చు.

*ఒక దేవతని పూజించి మరొక దేవతని ద్వేషిస్తే వేల కల్ప కాలం నరకంలో ఉంటాడు.

*మనం చేసే భావన అంతఃకరణం అంతా నిండి రక్త మాంసాల్లో అంతా వ్యాపిస్తుంది. అందుకే ఎప్పుడూ సద్భావాలు కలిగి ఉండాలి.

**<u>*పూజ చేయు క్రమము :</u>**

భూత శుద్ధి , ప్రాణాయామము, చేతోవృత్తిని అంతర్ముఖం చెయ్యటం కోసం న్యాసము, మంత్ర న్యాసము, మూర్తి ధ్యానం, స్థిర చిత్తం తో మంత్రం జపం, జప నివేదన, శ్లోక పఠనం .

*జ్ఞానం గణపతి, ఆనందం వల్లభా దేవి.

*ఉపాసకుడి స్థితి - ఉత్త్రమణము .

*ఉపాసన లేని జీవుడి జన్మ వ్యర్ధము.

*భక్తిలేని ఉపాసన కర్మగా మారుతుంది.

**<u>***బ్రహ్మము అనగా :</u>**

యజ్ఞం, ఔషధం, మంత్రం , హవిస్సు, అగ్ని , అందలి ఆజ్యము , హుతము , ధ్యానం, ధ్యేయం, స్తుతి, స్తోత్రం, నతి , భక్తి, వేదము, ఉపాసన , ఓంకారము , ప్రభువు, సాక్షి , మిత్రుడు, ఉత్పత్తికారకుడు, పోషకుడు , అసత్తు, సత్తు ( కారణం, కార్యం) , ఆత్మ , బ్రహ్మ, దానం, హోమ, తప , జపాదులుగా అన్నీ అని తెలుసుకుని , బ్రహ్మమునకే జప తపాదులని నివేదించాలి.

*అన్ని వర్ణములవారూ, స్త్రీలూ , పురుషులూ గణపతి ఉపాసన చేయవచ్చు.

*దేనియందు ఉత్కృష్టత ఉందో అది పరబ్రహ్మ విభూతి.

*నా నా విభూతులతో విశ్వం అంతా వ్యాపించాడు పరబ్రహ్మ.

*సృష్టిలో అత్యంత శ్రేష్టమైన వాటిలో భగవంతుణ్ణి చూడాలి .

*ప్రయత్న పూర్వకంగా పూజ చెయ్యాలి.

*శక్తులే ఇంద్రియములు అయినవాడు భగవంతుడు .

*జగత్తుని నిర్వహించటమే లీల.

*యోగులే  భగవత్ విరాట స్వరూపాన్ని చూడగలరు.

🙏🏼🙏🏼🙏🏼🙏🏼

## Day8:

అవ్యక్తమైన బ్రహ్మము మహాత్ముల తపోదృష్టికి తననుతాను వ్యక్తపరచుకున్న మూర్తులే ( స గుణ)

వ్యక్త మూర్తులు.

అన్నీ తెలిసిన పండితునికంటే భగవంతునియందు భక్తిగల పామరుడు గొప్పవాడు.

## భగవంతుణ్ణి పొందటానికి మార్గాలు:

- భగవంతుని యందే మనస్సు, బుద్ధి లగ్నం చేయి. కర్మలు భగవంతుణ్ణే ఉద్దేశించి చెయ్యి. అప్పుడు భగవంతున్ని పొందుతారు.
- లేదా
- అభ్యాస యోగం చెయ్యి
- లేదా
- కర్మలు భగవంతుడికి అర్పించు.
- లేదా
- ఫలాపేక్ష లేకుండా కర్మలు చెయ్యి.

## భగవంతునికి భక్తులలో ఇష్టమైన గుణాలు:

-నేను , నాది అనే అహం భావం లేకుండుట,

-ద్వేషం లేకుండుట కరుణ ( ఇతరుల కష్టాన్ని చూసి చలించటం)

-లాభ, లాభ, సుఖ, దుఃఖః , మాన అవమానములలో సమ బుద్ధి కలిగిఉండుట.

-ఎవరి వల్ల ఎవరికీ హాని లేదో, ఎవరికి ఇతరులనుంచి భయం లేదో - అనగా, ధర్మ జీవనమ్ చేస్తూ ఎవరికీ హాని తలపెట్టకుండుట.

-ఉద్వేగం, మానసిక బలహీనతలు, భయము, కోపం, ఆడంబరాలు లేకపోవుట.

-శత్రు, మిత్రు నిందా, స్తుతులలో  సమంగా ఉండుట.

మౌనం, నిశ్చల బుద్ధి, సాంగ రాహిత్యం కలిగి ఉండుట.

*ఎవరు వీటన్నిటినీ విచారణ చేసి స్వభావంగా మార్చుకుంటారో వారు భగవంతునికి ప్రీతి పాత్రులు.

**భగవత్ జ్ఞానం ఎలా వస్తుందంటే:**

-అర్జనం ( నిష్కపటత్వం),

- గురు శుశ్రూష,

-ఇంద్రియాలు కోరే విషయాలయందు వైరాగ్యం,

-శౌచం, సదాచారం, శాంతి, నిరాడంబరత్వం,

-జన్మాదులయందు, ఇవి వ్యర్థము అనే బుద్ధి కలిగి ఉండుట,

-సమ దృష్టి, దృఢ భక్తి, ఏకాంతిత్వము

-శమ దమములు ( అంతర్, బహిర్ ఇంద్రియ నిగ్రహములు),

ఇవన్నీ కలిగిఉండుటయే జ్ఞానము.

## క్షేత్రము అంటే:

పంచభూతాలు, పంచ తన్మాత్రలు, పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు, ఇచ్ఛ, వ్యక్తీకరించటం, ధైర్యము, దుఃఖము, చేతన ( కదలిక)- ఈ సంగం అంత కలిపి **క్షేత్రము** అంటారు.

క్షేత్రమునకు ఎవరివల్ల చేతనత్వం కలుగుతుందో అతడు **క్షేత్రజ్ఞుడు**.

*క్షేత్రములో "**జ్ఞ**" అనే బ్రహ్మము అహం రూపమైన చైతన్యముగా ఉన్నది అని తెలుసుకోవాలి.
*" జ్ఞ " అన్నిటియందూ సమముగా ఉంది.
*నాలోపలే ఉండి, నా బుద్ధి , చేతనత్వము, నా మనసు తెలిసినవాడే భగవంతుడు అని మనం తెలుసుకోవాలి.

## జ్ఞ అనగా:

ఏది అనాదియో, అంతము లేదో, దేనికి ఇంద్రియములు, గుణములు లేవో, అవ్యక్తమై , కార్య కారణాలకంటే విలక్షణమైనది, మనో బుద్ధులను ప్రేరేపించేది, విశ్వంలో అఖిల వ్యాప్తమై ఉన్నది, ఒకటే అయినా అనేక రూపములలో ఉన్నది,బాహ్యాభ్యంతరములందు పూర్ణమై ఉన్నది, తెలుసుకో సులభము కానిది, కష్టపడితేగానీ దొరకనిది, అతి సూక్ష్మము, లోకంలో ప్రకాశించేవాటన్నిటినీ ప్రకాశింపచేసేది.

*త్రిగుణాల చేత దేహాదులకి బంధింపబడ్డవాడు జీవుడు.

**గుణ విషయములు:**

శాంతి, ప్రకాశము, ఆనందము, తెలుసుకోగలగటం - **సత్వ గుణము.** ( వలన సుఖ జ్ఞానం కలుగుతుంది)

లోభం, కోరిక **- రజో గుణము.**( వలన కర్మ సంగం కలుగుతుంది)

మోహము, క్రియా న్యూనత , అజ్ఞానం , ఏమరుపాటు, - **తమో గుణము.** (వలన నిద్ర, ఆలస్యం కలుగుతుంది).

**సత్వ గుణ వృద్ధి** వలన ముక్తి, **రజో గుణ వృద్ధి** వలన సంసారము, **తమో గుణ వృద్ధి** వలన దుర్గతి కలుగుతాయి.

*సత్వగుణం వృద్ధి చేసుకుంటూ భగవంతుణ్ణి చెదరని భక్తితో భజించాలి.

**సత్వగుణ వృద్ధి కొరకు:**

*అగ్ని, సూర్య, చంద్ర, నక్షత్రాదులయందు, ఉత్తమ సాధకుని యందు, అనుష్టానము చేసే వారియందు, పరబ్రహ్మమును ఆరాధించు.

*ఇతడే సృష్టి, స్థితి కారకుడు అనే ఎరుకతో భజించాలి.

*ఆ పరబ్రహ్మమే బ్రహ్మ, విష్ణు, రుద్రా, గౌరీ , గణపతి అని గ్రహించాలి.

ఇంద్రాది లోకపాలకులు కూడా అంశ రూపులు.

**గుణ ప్రవృత్తులు:**

సత్వము **దైవీ ప్రవృత్తి.**

రజస్ తమో గుణములు **అసురీ ప్రవృత్తి.**

*సాత్విక ప్రవృత్తి ఉంటేనే భగవంతుణ్ణి ఆశ్రయిస్తారు.

*దైవీ ప్రవృత్తి ముక్తికి హేతువు.

**దైవీ ప్రవృత్తి లక్షణాలు :**

1. ఇతరుల గుణ గణములు చర్చ చేయకుండుట.

2. దయ.

3. క్రోధము లేకుండుట

4. చపలత్వం లేకుండుట

5. ధృతి

6. ఆర్జవమ్ ( నిష్కపటత్వం)

7. తేజస్సు

8. అహింస

9. అభయం

10. క్షమ

11. శౌచం

12. అమానిత్వము - గర్వము లేకుండుట.

**అసురీ ప్రవృత్తి  లక్షణాలు:**

1. అతివాదం

2. గర్వం,

3. పరుషంగా మాట్లాడటం,

4. డంభం,

5. అజ్ఞానంతో కూడిన కోపం,

6. ఆటోపం.

7. అభిమానం.

8. దర్పం.

**రాక్షస ప్రవృత్తి లక్షణాలు :**

1. కఠినంగా, నిష్ఠూరంగా మాట్లాడటం.

2. మదం

3. మోహం

4. ద్వేషం

5. హింసా ప్రవృత్తి

6. నిలకడ లేకపోవటం

7. ఇంకొకరు నశించాలనే బుద్ధి

8. క్రూర కర్మ

9. సత్పురుషులపై నమ్మకం లేకపోవటం

10. వేదాలను, భక్తులను, మునులను, దేవతలను, శృతులను, పురాణాలను నిందించటం.

11. పాషండ వ్యాక్యలయందు విశ్వాసము  కలిగిఉండుట.

12. ఆడంబరాలతో పనులు చేయుట.

13. తనదగ్గర లేనిది అవతలివాడి దగ్గర ఉందే అని ఏడుపు.

14. అనేక కోరికలు.

15. చిన్న చిన్న వాటికీ అబద్దాలు ఆడుతుంటారు.

16. ఇతరుల గొప్పతనాన్ని సహించలేకపోవటం.

17. ఇతరుల పనులు చెడగొట్టటం.

- ఇటువంటి **రాక్షస ప్రవృత్తి** గలవారి గతి **నరకాదులే**.

*ఏ జన్మలో ఉన్నా, భగవంతునిపై భక్తి ఉన్నవారు భగవంతుణ్ణి   పొందుతారు.

*భగవంతునిపై నిష్కామ ప్రేమ ఉన్నవారు అతి దుర్లభులు.

*నేను, నాది, నా నిర్వాకం అనుకునేవారు అదః పాతాళానికి పోతారు.

*అహంతో పూజ చేసేవాళ్ళు భగవంతుణ్ణి పొందలేరు.

*దైవీ ప్రవృత్తి పెంచుకుంటూ భగవంతునిపై భక్తితో ఉండాలి.

## నరకానికి నాలుగు త్రోవలు:

కామ, క్రోధ, లోభ, డంభములు .

## తపస్సులు :

**కాయక తపస్సు**: గురు, శాస్త్రవేత్తలను,వేదం ధర్మం పాటించేవారిని, దేవతలనూ పూజించుట.

**వాచక తపస్సు**: ప్రియమైన వ్యాక్యము, ఉద్వేగం పెట్టని విధంగా మాట, సత్య వాక్కు, శాస్త్రాధ్యయనం.

**మానసిక తపస్సు**: శాంతం, మౌనము, ఇంద్రియ నిగ్రహం, నిర్మలమైన భావం కలిగి ఉండుట.

కాంక్షారహితంగా శ్రద్ధతో చేసేది **సాత్విక తపస్సు**.

ఐశ్వర్యం కోసం, ఇతరుల గౌరవం కోసం చేసేది **రాజస తపస్సు**.

ఇతరులను బాధ పెట్టేందుకు చేసేది **తామస తపస్సు**.

## దానాలు:

దేశకాలాలకు అనుగుణంగా, వేదం శాస్త్రాలయందు విశ్వాసంతో సతిపాత్రులకు చేసేది **సాత్విక దానం.**

ప్రత్యుపకారం కోరుకుంటూ చేసేది **రాజస దానం.**

దేశ కాలాలు గుర్తించకుండా అపాత్రునికి చేసేది **తామస దానం.**

**జ్ఞానం:**

భిన్నముగా కనపడుతున్నా, అన్నిటియందూ ఒకే చైతన్యం ఉందని తెలుసుకునేది **సాత్విక జ్ఞానం.**

దేనికది వేరు వేరుగా చూడటం **రాజస జ్ఞానం.**

అసలు సరైన అవగాహనే లేకపోవటం, దేహాత్మ భావం తో, హేతు రహితంగా, అసత్యం గా ఉండేది **తామసిక జ్ఞానము.**

**కర్మ:**

కాంక్ష, కపట, ద్వేష రహితంగా చేసేవి **సాత్విక కర్మలు.**

ఫలేచ్ఛ తో చేసేది, కాంక్షా, కపటం, ద్వేష భావం తో చేసేవి **రాజస కర్మలు.**

శాస్త్ర విరుద్ధ,హింసాపూర్వకమైన కర్మలు **తామస కర్మలు.**

*ఉత్సాహంగా, వికార రహితంగా, సమ భావనతో ఉంటాడు **సాత్విక కర్త.**

*సాత్విక భావంతో తమ కర్మలను భగవంతునికి అర్పించేవారు పునర్జన్మ లేని పరమపదాన్ని పొందుతారు.

*అయోగ్యులముందు సాధన చెప్పరాదు.

*ఈ గణేశ గీతను ధారణ చేసి ఆచరించాలి.

*ఆత్మ తత్వ మననానికి ఏకాంతం అవసరం.

*సంగమున్నంత కాలం నీ గురించి ( లోపలి భగవంతుడి గురించి) నువ్వు తెలుసుకోలేవు.

<u>సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు</u>

🙏🏽🙏🏽🙏🏽🙏🏽